శ్రీవారి ఆదాయం 1,403 కోట్లు

- **2023 వివరాలు వెల్లడించిన టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి**

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): గత ఏడాదిలో తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 1,403.74 కోట్లు సమకూరింది. రికార్డు స్థాయిలో వరుసగా 22వ నెల కూడా రూ.100 కోట్ల ఆదాయం వచ్చింది. ఒక్క డిసెంబర్‌లోనే రూ.116 కోట్ల ఆదాయం రావడం విశేషం. స్వామివారి హుండీ ఆదాయం వివరాలను టీటీడీ ఈవో వైవీ ధర్మారెడ్డి మంగళవారం వెల్లడించారు. 2023లో స్వామివారిని 2.54 కోట్ల మంది భక్తులు దర్శించుకొన్నట్టు చెప్పారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంలో అధికం

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని డిసెంబర్ 23 నుంచి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం జరిగింది. ఈ 10 రోజుల్లో 6,47,452 మంది శ్రీవారిని దర్శించుకున్నారని ఈవో తెలిపారు. హుండీ ద్వారా రూ.40.10 కోట్ల ఆదాయం వచ్చిందని చెప్పారు.

వీఆర్‌ఏలకు ఎంప్లాయీ ఐడీలు

- ట్రెజరీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం
- ఆగస్టు నుంచే వేతనాల చెల్లింపు
- క్రమబద్ధీకరణ కాకుంటే గౌరవ వేతనమే

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): వివిధ శాఖల్లోకి సర్దుబాటు అయిన వీఆర్‌ఏలకు ఎంప్లాయీ ఐడీలు ఇవ్వాలని ఖజానా శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వెంటనే వేతనాలను వారి ఖాతాల్లో జమ చేయాలని మంగళవారం ఆదేశించింది. ఈ మేరకు వివరాలను పరిశీలించి తక్షణం ఎంప్లాయీ ఐడీలు ఇవ్వాలని ఖజానా శాఖ అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఇతర శాఖల్లో విధుల్లో చేరిన వారికి వారి పేస్కేల్ ప్రకారం వేతనాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమబద్ధీకరణకు ఒప్పుకోకుండా ఏ శాఖలోనూ చేరనివారికి, ఏదేని కారణం వల్ల ఉద్యోగోన్నతి ఆగిపోయిన వీఆర్‌ఏలకు గౌరవ వేతనం చెల్లించనున్నది. రెవెన్యూ శాఖలోని వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తూ నిరుడు జూలై 24న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారికోసం 14,954 పోస్టులను మంజూరు చేసింది. నిరుడు ఆగస్టులో 16,758 మందిని క్రమబద్ధీకరించగా, దాదాపు 15 వేల మంది విధుల్లో చేరారు. అయితే రెవెన్యూ శాఖకు చెందిన 30 మంది ఆఫీస్ సబార్డినేట్లు (ఓఎస్) హైకోర్టును ఆశ్రయించడంతో స్టే విధించింది. దీంతో వారికి ఎంప్లాయీ ఐడీలు ఇవ్వలేదు. వీఆర్‌ఏ వ్యవస్థ రద్దుతో పాత వేతనాలు రాక, ఎంప్లాయీ ఐడీలు లేక పే స్కేల్ ప్రకారం కొత్త వేతనాలు దక్కలేదు. నవంబర్‌లో కోర్టు కేసు ముగిసింది.

పెండింగ్ వేతనాలు చెల్లిస్తారా?

వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ ఈ ఏడాది ఆగస్టులో పూర్తయింది. సాంకేతిక కారణాల వల్ల ఇప్పటివరకూ వారికి వేతనం అందలేదు. తాజాగా ప్రభుత్వం ఎంప్లాయీ ఐడీలు ఇస్తుండటంతో వారు ఊపిరి పీల్చుకొంటున్నారు. అయితే వారికి ఐదు నెలల వేతనం వేస్తారా? లేదా ప్రస్తుతం ఒక నెల వేతనం ఇచ్చి మిగతావి భవిష్యత్తులో ఇస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. అయితే, క్రమబద్ధీకరణ పూర్తయిన ఉద్యోగులకు ఆగస్టు నుంచి వేతనాలు అందించడానికి అభ్యంతరం లేదని రెవెన్యూ శాఖ తాజాగా ఆర్థిక శాఖకు తెలిపినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో తమకు ఐదు నెలల వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని వీఆర్‌ఏలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పెండింగ్ చలాన్లకు నకిలీల బెడద

- **ఫేక్ వెబ్‌సైట్లలో చెల్లింపులు వద్దు : పోలీసులు**

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 2 (నమస్తే తెలంగాణ): డిస్కౌంట్‌తో పెండింగ్ చలాన్లు చెల్లించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో సైబర్ నేరగాళ్లు అవకాశంగా తీసుకుంటున్నారు. నకిలీ వెబ్‌సైట్లు క్రియేట్ చేసి వాహనదారులను తికమకపెడుతూ డబ్బులు దోచేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. వీటిపై జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. echallans.tspolice.gov.in/publicview అనే అసలైన వెబ్‌సైట్‌లా echallantspolice.in నకిలీ వెబ్‌సైట్‌ను తయారు చేసినట్టు పోలీసులు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఎవరైనా నకిలీ వెబ్‌సైట్ల ద్వారా మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ విభాగం పోలీసులకు హెల్ప్ లైన్ నంబర్ 1930 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.

నరేందర్‌రావు బదిలీ

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): రెవెన్యూ శాఖ అదనపు కార్యదర్శి, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేందర్‌రావును ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనను రాష్ట్ర ఫుడ్ కమిషన్‌లో సభ్య కార్యదర్శిగా నియమించింది. సభ్యకార్యదర్శిగా ఉన్న జీ మనోహర్‌ను జీపీడీ (జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్)లో రిపోర్ట్ చేయాలని సూచించింది.

సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నిక

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ శాసన, సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ,అజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా నజ్మాషేక్, ఆర్గనైజింగ్ జాయింట్ సెక్రటరీగా కే ఉమావతి, స్పోర్ట్స్ జాయింట్ సెక్రటరీగా ఏ కొండయ్యను ఎన్నుకొన్నారు.

టీజీఎల్‌పీ లోగో ఆవిష్కరించిన హరీశ్‌రావు

హైదరాబాద్, జనవరి 2(నమస్తే తెలంగాణ) : తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీఎల్‌ఏ) లోగోను మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఇటీవలే ఎన్నికైన రాష్ట్ర నూతన కార్యవర్గం సిద్దిపేటలో హరీశ్‌రావుతో భేటీ అయ్యింది. టీజీఎల్‌ఏ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా సీహెచ్ కనకచంద్రం, ప్రధానకార్యదర్శిగా శేఖర్, అసోసియేట్ అధ్యక్షుడిగా కొండల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహ, ఉపాధ్యక్షుడిగా కే శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిద్ధారెడ్డి, ప్రచార కార్యదర్శిగా నాగేందర్, అధికార ప్రతినిధిగా ఎన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా పవన్ ఎన్నికకాగా, హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి సీఎం హామీ : పీఆర్టీయూ టీఎస్

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): విద్యారంగంలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తమకు హామీనిచ్చినట్టు పీఆర్టీయూ టీఎస్ నేతలు తెలిపారు. సంఘం నేతలు మంగళవారం సచివాలయంలో సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘం క్యాలెండర్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు రవీందర్, మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి ఉన్నారు.

4న 'గురుకుల' స్పాట్ అడ్మిషన్లు

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల న్యాయ కళాశాలల్లో ఇంటిగ్రేటెడ్ ఎల్‌ఎల్‌బీ కోర్సు మొదటి సంవత్సరం స్పాట్ కౌన్సెలింగ్ ఈ నెల 4న నిర్వహిస్తున్నట్టు సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు తెలిపారు. లాసెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని, వివరాలకు www.tswreis.ac.in లేదా www.ttwrdcs.ac.in లేదా mjptbcwreis. telangana.gov.in ను సంప్రదించాలని సూచించారు.

124 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): గురుకుల ప్రతిభ కళాశాలలో (సీవోఈ) శిక్షణ పొంది ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన 124 మంది విద్యార్థులను మంగళవారం సత్కరించారు. గురుకులాల సొసైటీ కార్యదర్శి నవీన్ నికోలస్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌లతోపాటు రూ.40వేల చొప్పున నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఎంబీబీఎస్ అడ్మిషన్ పొందిన 160 మంది విద్యార్థులకు రూ.50 వేల చొప్పున నగదును అందించారు.

'మల్లన్న పూజా బాధ్యతలు అసాదులకే ఇవ్వాలి'

ఖైరతాబాద్, జనవరి 2: కొమురవెల్లి మల్లన్న పూజా బాధ్యతలను అసాదులకే (గొల్లకురుమ, ఒగ్గు కళాకారులు)కే ఇవ్వాలని ఓయూ విద్యార్థి నేత కురుమ శ్రీశైలం కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వందల ఏండ్లుగా మల్లన్న పూజలు అసాదులే అనవాయితీగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గడిచిన 30 ఏండ్లుగా ఆ బాధ్యతలను ఇతర పూజారులకు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది జాతరలోగా తమ విధానంలో పూజ చేసే అవకాశం కల్పించాలని, త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తమకు అనుమతి ఇవ్వకపోతే ఆమరణ దీక్షకు సైతం వెనుకాడమని స్పష్టం చేశారు. సమావేశంలో అగ్గు సంతోష్ యాదవ్, పీ ప్రసాద్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే 'బెస్ట్ పోలీస్ స్టేషన్'గా రాజేంద్రనగర్

- **17వేల పోలీస్ స్టేషన్లలో తెలంగాణకు మొదటిస్థానం**
- **5న అవార్డు ప్రదానం చేయనున్న అమిత్‌షా**

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): దేశంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన రాజేంద్రనగర్ పీఎస్ నిలిచింది. నిరుడు దేశవ్యాప్తంగా ఈ అవార్డు కోసం సుమారు 17వేలకుపైగా పోలీస్ స్టేషన్ల పేర్లు వెళ్లగా.. 74 పోలీస్ స్టేషన్లను షార్ట్‌లిస్ట్ చేశారు. ఆ 74లో మూడు ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేయగా, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు మొదటిస్థానం దక్కింది. ఆ తర్వాతి స్థానాల్లో జమ్ముకశ్మీర్‌కు చెందిన షేర్‌ఘరి, వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సెరంపూర్ (చందన్‌నగర్ కమిషనరేట్) పోలీస్ స్టేషన్లు నిలిచాయి. ఉత్తమంగా నిలిచిన ఈ మూడు పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు ఈ నెల 5న జైపూర్‌లోని 'రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్'లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అవార్డు ప్రదానం చేయనున్నట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో కాన్ఫరెన్స్ సెక్రటరీ అండ్ జాయింట్ డైరెక్టర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు సమాచారం ఇచ్చారు. దేశంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా రాజేంద్రనగర్ ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉన్నదని రాజేంద్రనగర్ ఎస్‌హెచ్‌వో బీ నాగేంద్రబాబు తెలిపారు. ఈ విజయం మా స్టేషన్‌లో విధులు నిర్వర్తించిన ప్రతి ర ఒక్క సిబ్బందికి ఈ విజయం అంకితమని పేర్కొన్నారు.

అస్సాంలో తెలంగాణ విద్యార్థిని అనుమానాస్పద మృతి

గువాహటి, జనవరి 2: అస్సాంలోని గువాహటి ఐఐటీలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న తెలంగాణకు చెందిన విద్యార్థిని ఐశ్వర్య పుల్లూరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని డిసెంబర్ 31న ఐశ్వర్య, ఆమె ముగ్గురు స్నేహితులు గువాహటికి వచ్చారు. అంతకుముందే బుక్ చేసిన హోటల్ రూమ్‌లోకి అర్ధరాత్రి దాటిన తర్వాత చేరుకున్నారు. అప్పటికే వారు మత్తులో ఉన్నారని హోటల్ సిబ్బంది తెలిపారు. మరునాడు ఐశ్వర్య వాష్ రూమ్ వద్ద స్పృహతప్పి పడి ఉండటంతో ఆమెను గౌహతి మెడికల్ కాలేజీకి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు ప్రకటించారు. ఆమె మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు. ఐశ్వర్య మరణానికి ఐఐటీ సిబ్బంది, విద్యార్థులు సంతాపం తెలిపారు.

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
సత్యమేవ జయతే

సెక్షన్ 3G లోని సబ్-సెక్షన్ (3)తో చదువబడే సెక్షన్ 3(D) క్రింద ప్రకటన

న్యూ ఢిల్లీ, 20 సెప్టెంబర్, 2023

S.O.4141(E)- జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును)లోని సెక్షన్ 3Aలోని సబ్-సెక్షన్ (1) క్రింద జారీచేసిన భారత రాజ పత్రం, విశేష పత్రం పార్ట్-II, సెక్షన్ 3లో ప్రచురించబడిన రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, **S.O.No.5093(E),** తేదీ: 02 నవంబర్, 2023 ద్వారా కేంద్ర ప్రభుత్వం **తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లాలో మహబూబ్‌నగర్ - చించోలి సెక్షన్ (ప్యాకేజ్-2) (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తాండూర్)లో కి.మీ. 60.255 నుండి కి.మీ. 102.834వరకు భూమి విస్తరణలో NH-167N** యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/పేవ్డ్ షోల్డర్‌తో రెండు లేన్/ నాలుగు లేనింగ్ మొదలగునవి) మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కోసం సదరు ప్రకటనకు అనుబంధ షెడ్యూల్‌లో నిర్దేశించిన భూమి సేకరణ కొరకు వారి ఉద్దేశం ప్రకటించింది.
సదరు నోటిఫికేషన్ ప్రధానాంశం సదరు చట్టంలోని సెక్షన్ 3Aలోని సబ్-సెక్షన్ (3) క్రింద 23.11.2022న **"నమస్తే తెలంగాణ" (తెలుగు) మరియు "ది హిందూ" (ఇంగ్లీష్)** వార్తాపత్రికలలో ప్రచురించబడినది.
సమర్థ ప్రాధికారి సెక్షన్ 3-C క్రింద ఫైల్ చేసిన అభ్యంతరాలను స్వీకరించి, పరిశీలించారు మరియు వాటిని తగిన విధంగా పరిష్కరించారు.
సదరు చట్టంలోని సెక్షన్ 3Dలో సబ్-సెక్షన్ (1)ను అనుసరించి, సమర్థ ప్రాధికారి వారి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి దాఖలు చేశారు.
సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాల వినియోగించుకుంటూ సమర్థ ప్రాధికారి యొక్క సదరు నివేదిక స్వీకరించిన మీదట కేంద్ర ప్రభుత్వం పై సదరు ప్రయోజనం కొరకు సదరు షెడ్యూల్‌లో తెలిపిన భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ప్రకటిస్తోంది. మరియు
సదరు చట్టంలోని సెక్షన్ 3D క్రింద అవసరమైన విధంగా నం. 3973 తేది. 20.09.2023 కలిగిన భారత రాజపత్రం, విశేషపత్రం, పార్ట్-II లో సదరు డిక్లరేషన్ ప్రచురించబడినది.
తదుపరిగా, సదరు చట్టంలోని సెక్షన్ 3Dలో సబ్-సెక్షన్ (2)ను అనుసరించి, అధికారక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురణపై కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటన ఇస్తోంది, సదరు షెడ్యూల్‌లో పేర్కొనబడిన సదరు భూమి ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించి ఉంటుంది, ఏ తాకట్టు రుణభారాలు లేకుండా ఉంటుంది.
అందువలన, ఇప్పుడు, సెక్షన్ 3Gలోని సబ్-సెక్షన్ (3)ను పాటిస్తూ, సమర్థ ప్రాధికారి అనగా **రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, తాండూర్** కార్యాలయంలో ఈ బహిరంగ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజుల కాలవ్యవధిలోగా (కార్యాలయ వేళలలో) దిగువ ఇందులో ఇవ్వబడిన షెడ్యూల్‌లో తెలిపిన భూమికి సంబంధించి ఈ ప్రొసీడింగ్స్ క్రింద సేకరించబడే భూమి యజమానులు లేదా భూమిలో ప్రయోజనంగల వ్యక్తులందరినీ వారి క్లెయిమ్‌లను దాఖలు చేయుటకు సమర్థ ప్రాధికారి ఇందుమూలముగా ఆహ్వానిస్తున్నారు.
దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న భూములలో ప్రయోజనంగల వ్యక్తులందరూ (భూముల యజమానులు మరియు ప్రయోజనంగల ఇతర వ్యక్తులు) సదరు భూమిలో (వారి వాటా, భూమి ఏరియా, దానికి అనుసంధానం చేసిన ఇతర ఆస్తులు ఉదా: కట్టడాలు/చెట్లు మొదలైనవి) మరియు సంబంధిత రికార్డులతోసహా సదరు భూములలో సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ వారి క్లెయిమ్‌లను దాఖలు చేయాల్సిందిగా ఇందుమూలముగా సూచించబడుచున్నారు.
సదరు భూమి యజమానులు లేదా ప్రయోజనంగల వ్యక్తులు వారి పరిహారం మొత్తం జమచేసేందుకు వారి బ్యాంక్ అకౌంట్ల వివరాలను తెలియజేయవలెను.
సదరు క్లెయిమ్‌లను దిగువ సూచనాత్మక ఫార్మాట్‌లో దాఖలు చేయవలెను.

గ్రామం/ పట్టణం పేరు	భూ యజమాని / ప్రయోజనం గల వ్యక్తి పేరు	ఫీల్డ్ సర్వే నెం.	అతని/ఆమె వాటాలో భూమి విస్తీర్ణం	ఏవైనా కట్టడాలు /చెట్లు/గొట్టపు బావి భూమిపై ఉన్నవి	అతను/ఆమె నిర్వహిస్తున్న ఖాతా ఉన్న బ్యాంక్ మరియు శాఖ పేరు	బ్యాంక్ ఖాతా నెం.....,బ్యాంక్ శాఖ యొక్క IFSC కోడ్ వివరాలు

షెడ్యూలు

తెలంగాణ రాష్ట్రంలోని **వికారాబాద్ జిల్లాలో కి.మీ. 60.255** నుండి కి.మీ. 102.834 (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తాండూర్) భూమి యొక్క మహబూబ్‌నగర్-చించోలి సెక్షన్ (ప్యాకేజ్-2) వరకు భూమి విస్తరణలో NH-167N పరిధిలోకి వచ్చే కట్టడాలు లేదా కట్టడాలు లేకుండా సేకరించనున్న భూమి సంక్షిప్త వివరణ.

రాష్ట్రం : తెలంగాణ **జిల్లా : వికారాబాద్**

క్ర.సం.	సర్వే నెంబర్	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం హెక్టార్లలో	భూమి యజమాని/ ప్రయోజనం గల వ్యక్తి పేరు	కట్టడాలు
1	2	3	4	5	6	7
తాలూకా: కొడంగల్						**గ్రామము: కొడంగల్**
1	202/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.1214060	వెంకట్ రెడ్డి దేశ్‌ముఖ్ తండ్రి మహదేవప్ప	
2	25/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	1.3152280	1. ప్రభు చారి తండ్రి మోనయ్య 2. ఖలీల్ తండ్రి అక్బర్ అలీ 3. కె. లక్ష్మమ్మ భర్త కిష్టయ్య 4. కె శ్రీనివాస్ తండ్రి బ్రహ్మయ్య	
3	26/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.4856230	1. సామ రవీందర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి, 2. ఎం. రఘురాం రెడ్డి తండ్రి అనంత్ రెడ్డి, 3. కావడి రాజవర్ధన్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి, 4. సామ విట్టల్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి, 5 కావడి శ్రీకాంత్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, 6. దేవర వికాస్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి	వ్యవసాయేతర భూమి (నాలా కన్వర్షన్)
4	26/3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0910540	కనుకుర్తి రాములు తండ్రి భీమయ్య	(నాలా కన్వర్షన్)
5	42/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0334000	మహమ్మద్ ఇర్ఫాన్ తండ్రి షాబుద్దీన్	(నాలా కన్వర్షన్)
గ్రామము: హుస్నాబాద్						
6	3/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0101700	1 నాయికోటి మాధవులు కృష్ణయ్య తండ్రి ఆశప్ప, 2 మాటూరు చిన్న బస్వరాజ్ తండ్రి ఈరప్ప	ఇంటి స్థలం
గ్రామము: పర్సాపూర్						
7	120/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0202300	1 కతిగొట్ల బందెమ్మ భర్త మొగులయ్య, 2. కతిగొట్ల సాయప్ప తండ్రి భీమప్ప, 3. కతిగొట్ల చిన్న మల్లప తండ్రి ఆశన్న	
8	121/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0505800	ప్రభుత్వ భూమి	
తాలూకా: యాలాల్						**గ్రామం: దౌలాపూర్**
9	15/2	ప్రైవేట్ (శికం)	మెట్ట	0.0111300	షికం	
10	63/2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి (వ్యవసాయ భూమి)	0.0890700	1 రమేష్ తండ్రి ఈశ్వరప్ప 2. సోమనాథ్ తండ్రి ఈశ్వరప్ప	
గ్రామము: చెన్నారం						
11	92/2	ప్రభుత్వ (ప్రభుత్వ భూమి)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.1618000	ప్రభుత్వ భూమి (కంపోస్ట్ షెడ్)	
గ్రామము: రసూల్‌పూర్						
12	1/1/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0779400	ఫకీరా సమ్మయ్యగిరి తండ్రి శ్యామయ్య	(నాలా కన్వర్షన్)
13	20/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0111300	కాలువ	
గ్రామము: అగ్గనూర్						
14	122/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0050550	కాల్వ శంకర్ తండ్రి బిచ్చయ్య	RCC షట్టర్-1
15	122/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0050550	1. సంగమేశ్వర్ తండ్రి నర్సింలు 2. రాజ్యలక్ష్మి భర్త సంగమేశ్వర్	RCC షట్టర్స్-2
16	122/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0020220	చింతమోళ్ల వెంకట్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి	RCC షట్టర్-1
17	122/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0101100	కాల్వ వెంకట నాగేందర్ తండ్రి బిచ్చయ్య	RCC షట్టర్-1
18	122/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0030330	బాలేశం గుప్తా తండ్రి పుండరీకం	RCC షట్టర్-1
19	122/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0150000	వెంకటేశ్వర్లు తండ్రి చంద్రయ్య	RCC షట్టర్స్-2
20	123/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0404600	గోపాల్ రెడ్డి తండ్రి బసిరెడ్డి	RCC షట్టర్
21	123/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.1214000	కాల్వ రవిశంకర్ తండ్రి వెంకటయ్య	RCC షట్టర్
తాలూకా: తాండూర్						**గ్రామం: తాండూర్**
22	214/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	1.2646430	1.ఎఫ్.ఎస్. గిరి తండ్రి సాయమయ్య 2. సుశీల భర్త ఎఫ్.ఎస్. గిరి	నాలా కన్వర్షన్
23	246/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.1112890	కాశీం సాబ్ తండ్రి హుస్సేన్ సాబ్	
24	264/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.2731630	కాశీం సాబ్ తండ్రి హుస్సేన్ సాబ్	
25	265/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.9813620	భాజా అజీముద్దీన్ తండ్రి మొయినుద్దీన్	
గ్రామము: అల్లాపూర్.ఎస్						
26	207/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.1618700	విశ్వనాథ్ గౌడ్ తండ్రి హన్మయ్య	
27	208/1/1/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.2023400	అంబ్రేలి తండ్రిఖాదర్ అలీ	
28	208/1/1/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.2023400	భాజా బీ భర్త హుస్సేన్ సాబ్	
29	208/1/1/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.4046800	రత్నమ్మ భర్త చంద్రప్ప	
30	208/1/1/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0809300	మహిపాల్ తండ్రి బాలప్ప	
31	208/1/1/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0202300	జి.నర్సమ్మ భర్త లాలప్ప	
32	208/1/1/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.2529200	ప్రభుత్వ భూమి	
33	208/2/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.3035000	జి.లక్ష్మమ్మ భర్త అర్జునప్ప	
34	208/2/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.2023400	జి.రత్నమ్మ భర్త బాలప్ప	
35	31/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0334000	ప్రభుత్వ భూమి	
గ్రామము: రామ్‌పూర్						
36	6/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0334000	ప్రభుత్వ భూమి	
గ్రామము: ఐనెల్లి						
37	70/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట (వ్యవసాయ భూమి)	0.0334000	ప్రభుత్వ భూమి	
			మొత్తం	**7.242703**		

సమర్థ ప్రాధికారి (భూసేకరణ) & రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, తాండూర్

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
సత్యమేవ జయతే

సెక్షన్ 3G లోని సబ్-సెక్షన్ (3)తో చదువబడే సెక్షన్ 3(D) క్రింద ప్రకటన

న్యూ ఢిల్లీ, 10 అక్టోబర్, 2023

S.O.4400(E)- జాతీయ రహదారుల చట్టం 1956 (48